W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-08-2025





## ప్రతి ఒక్కరు వాకింగ్ చేయండి ఆరోగ్యంగాన్ని కాపాడుకోండి




నేటి సమాజంలో మానవులు తీసుకొనే ఆహారంలో అనేక మార్పులు వస్తున్న నేపథ్యంలో మనిషి ఆరోగ్యంగా జివించే పరిస్థితి కనబడడం లేదని ఆరోగ్యం కాపాడుకోవాలని ఉదయం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వాకింగ్ చేయడం మేలుకరమని పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ వాకర్స్ పౌర సమాజానికి పిలుపునిచ్చారు.



## గో బ్యాక్ మార్వాడిస్ కాదు - రోహింగ్యా ముస్లింలను తరిమిద్దాం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి

దేశంలో ప్రాంతీయత, వర్గీయత, మతపరమైన విభజనలు పెంచే కుట్రలు కొత్తకొత్త రూపాల్లో బయటకు వస్తున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

05




## 30 రోజుల కస్టడీ బిల్లు ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

### తమ్మినేని వీరభద్రం

ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు.

# విద్యాభివృద్ధికి పొంగులేటి ముద్ర

06

**497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు**

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, మహా

- సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలి
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి

497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.

గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.

# నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## భద్రతా ప్రమాణాలు లేకపోవడం వలన ప్రమాదాలు: గుండా ఉపేందర్ రెడ్డి




**కూసుమంచి, మహా:** ఖమ్మం -సూర్యాపేట జాతీయ రహదారిపై అనునిత్యం ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు, ఐన జాతీయ రహదారి అధికారులు నిర్లక్ష్యం వహించడం దారుణమని, వారం రోజులుగా జరుగుతున్న మరమత్తులు నేటికీ పూర్తి కాకపోవడం వారి భాధ్యత రాహిత్యం తెలియచేస్తుందని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ పనులు జరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఉండటం వలన గత రాత్రి కూసుమంచి ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదం జరిగి ఒక వాహనదారుడి చనిపోయారని తెలిపారు. జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, కేవలం ఒక చిన్న రెడ్ కోన్ లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రమాదం జరిగిన తరువాత నిద్ర మేల్కొన్న అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టే ముందు కనీసం రోడ్డు మళ్లింపు చర్యలు తీసుకోకుండా, కేవలం ఒక వాహనం ప్రయాణించే దారి మత్రమే ఉంచి ప్రమాదాలకు కారణం అయ్యారు. కూసుమంచి ఫ్లై ఓవర్ తరువాత నిర్ణీత దూరం పాటించకుండా భద్రతా ప్రమాణాలు కు అనుగుణంగా కాకుండా ఎంట్రీ పాయింట్ ఇవ్వడం గమనార్హం అన్నారు. నిర్మాణం చేపట్టిన కొద్ది కాలంకే జాతీయ రహదారి అధ్వానంగా మారటం ప్రయాణికులను, వాహనదారుల ను ఆందోళనకు గురి చేస్తుందని ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. జాతీయ రహదారి. పూర్తి స్థాయిలో నిర్మాణం చేయకుండా టోల్ చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు. జాతీయ రహదారి నిర్మాణం వెంబడి డివైడర్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలి వేసి వాహనదారుల నుండీ డబ్బులు దండుకుంటున్నారు. ఫ్లై ఓవర్ ల కింద, పైన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికీ ఐన సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన సదరు కాంట్రాక్టర్, జాతీయ రహదారి మేనేజర్ పైన విచారణ చేపట్టి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



**మధిర మహా:** ఎర్రుపాలెం, బోనకల్, మధిర, మండలంలోని గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగానే పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని సీ ఐ డి.మధు స్పష్టం చేశారు. మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం, విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సి ఐ, డి.మధు కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు వాకింగ్ చేయండి ఆరోగ్యంగాన్ని కాపాడుకోండి



**ఖమ్మం, ఆగస్టు 21, మహా:** నేటి సమాజంలో మానవులు తీసుకొనే ఆహారంలో అనేక మార్పులు వస్తున్న నేపథ్యంలో మనిషి ఆరోగ్యంగా జివించే పరిస్థితి కనబడడం లేదని ఆరోగ్యం కాపాడుకోవాలని ఉదయం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వాకింగ్ చేయడం మేలుకరమని పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ వాకర్స్ పౌర సమాజానికి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకింగ్ పూర్తి చేసుకున్న అనంతరం పెవిలియన్ గ్రౌండ్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమాజంలో మానవులు తీసుకొనే ఆహారం పదార్థాలు అన్ని కలుషితం అవుతున్నాయని త్రాగే నీరు సైతం సరైంది కాదని వీటన్నిటికీ తోడు పౌరులు ముఖ్యంగా యువత చడు అలవాట్లకు బానిసై ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని దీని వల్ల కుటుంబ సభ్యులు మనోవేదనకు గురి అవుతున్నారని ఆసుపత్రులు ఆశ్రయించి ఆర్థిక భారాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ యువత చడు అలవాట్లకు దూరంగా ఉండాలని కుటుంబ సభ్యులు అనారోగ్యం భారీన పడకుండా ఉండాలంటే ఒకటే మార్గం వాకింగ్,మరియు వ్యాయామాలు ఖచ్చితంగా చేయాలని కోరారు. అనేక సంవత్సరాల నుండి పెవిలియన్ గ్రౌండ్ నందు ఉదయం సమయాన వాకింగ్ చేస్తున్నామని ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తలేదని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ వాకింగ్, యోగా, ఎక్సర్సైజ్ లాంటివి చేసి సరైన ఆహారం తీసుకొని నిండు నూరేళ్ళు జీవించాలని పౌర సమాజానికి పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగవరపు వీరభద్రం, కొండమీద వెంకట్, వెంకటనారాయణ, నెళ్ళూరి అత్యుతరావు, గోళ్ళ రాంబాబు, పాటి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోడ గడియారాలు పంపిణీ



**బోనకల్ మహా:** ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఉన్న గోడ గడియారాలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో, బుధవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల గోవిందరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు , ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గోపి,పులుసు నరేంద్ర ,నాయకులు గుడ్డూరి వీరభద్రం,బీసీ సెల్ శ్రీనివాస చారి ,పెద్దపోలు కోటయ్యా ,ఎస్సీ సెల్ రమేష్ ,గౌతం ,కిరణ్ ,జయరాజు సైదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం, ఆగస్టు 21, మహా:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ హాజరై.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఇతర నేతలతో కలిసి.. వివిధ నియోజకవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ.. ఎంపీ గారు ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాథపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్.మజీద్, గౌస్, ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్, ఎయిర్టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం లీగ్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా నజీమా నియామకం



**ఖమ్మం, మహా:** ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నజీమాను జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా నియమించారు. ఖమ్మం పట్టణ కమిటీ సమావేశంలో ఆమెకు ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ మహిళా సమస్యల మీద మహిళలకు అండగా మహిళా కమిటీ పని చేయాలని దానికి అధ్యక్షురాలుగా నియమితులైన నజీమా ఆ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించాలని పార్టీవలోపేతానికి మరింత ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన నజీమా మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఉన్న తాను పేద ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా ఇప్పటివరకు పాత్ర నిర్వహించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరిన తర్వాత ఆ బాధ్యత మరింత పెరిగిందని మహిళలు పేదలకు ఎటువంటి సమస్యలు ఉన్న వారి పక్షాన పోరాడుతానని తన ఎంపికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబాకు అదే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, పట్టణ అధ్యక్షుడు వసీం అక్రమ్, జక్రియ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

## ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**కూసుమంచి, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా నిల్వలు కావాల్సిన మేర అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక రైతు బిడ్డగా ఖమ్మం ప్రజల దీవెనలతో తనను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపించినప్పుడు పార్లమెంట్‌లో రైతుల సమస్యల కోసం పోరాటం చేశానని అన్నారు. నాడు పార్లమెంట్ సాక్షిగా యూరియా లభ్యత విషయమై పలు లిఖిత పూర్వక ప్రశ్నలు సంధించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా సరైన సమయంలో పంపించాలని లేఖలు రాయడం తో పాటు, లోక్ సభలో మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఎరువుల సరఫరా కోసం రైల్వే వ్యాగన్లు అదనంగా అందుబాటులో కావాలని నాటి రైల్వేమంత్రిని కూడా కలవడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటంతో పాటు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని కూడా నామ గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాని ఎరువుల కొరత ఇవాళ వచ్చిందని ఆయన అన్నారు. అప్పుడు కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకున్నందువల్ల ఎటువంటి ఇబ్బంది రాలేదని తెలిపారు. ఇప్పుడు మాత్రం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఎరువుల కోసం రైతులు పెద్ద క్యూలైన్లు కడుతున్నారని,



యూరియా కోసం దుకాణాల ముందు పడిగాపులు పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని నామ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియాను రైతులకు ఎక్కువ ధరలకు అమ్మకుండా, అవసరమైన మేరకు వారికీ తక్షణం అందించాలన్నారు. కొంతమంది వ్యాపారులు యూరియాతో పాటు ఇతర ఎరువులు, పురుగుమందులు కూడా కొనాలని రైతులపై ఒత్తిడి తేవడాన్ని అరికట్టాలని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యవసాయ అధికారులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కువ ధరలకు అమ్ముతూ రైతులను ఇబ్బంది పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎరువుల కోసం అల్లాడే పరిస్థితిని అరికట్టకపోతే పంటల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ధరలు పెరిగి సామాన్య ప్రజలు కూడా కష్టాల్లో పడతారని నామ స్పష్టం చేశారు.

## ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి




**కల్లూరు, మహా:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం నాడు కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే స్టోర్ రూమ్ మరియు స్టాక్ రూమ్ విద్యార్థినిలకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల యొక్క చరిత్ర స్టేట్ లెవెల్ లో మార్మోగిపోయిందని, విద్యార్థినిలకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు కంప్లైంట్ లు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని, మెనూ ప్రకారము పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వండిన ఆహారము ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, హెచ్ఎం శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలను అందుబాటులో ఉంచాలి



**సత్తుపల్లి, ఆగస్టు 21, మహా:** విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడతామని మనసులో ఒక గోల్ ఎంచుకుంటారో దానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి ప్రతిరోజు సాధన చేసేలా సంబంధిత వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సత్తుపల్లి లోని గిరిజన సంక్షేమ బాలురు మరియు బాలికల పి ఎం హెచ్ వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాల లోని డార్మెటరీ, వంట గదులు, సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ లు మరియు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా వేడిగా వండిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇటీవల భద్రాచలం గురుకులం, కల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఆహారం సరిగా లేనందున పిల్లలు అస్వస్థకు గురైన విషయాన్ని సంబంధిత వార్డెన్ లో దృష్టిలో పెట్టుకొని, జిసిసి ద్వారా సరఫరా చేసే నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో చెక్ చేసుకున్న తర్వాతనే తీసుకోవాలని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లు రాములు, మాధవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం, మహా:** ఉప రాష్ట్రపతి పదవికి ఇండియా కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా గురువారం పార్లమెంట్ వద్దకు విచ్చేసిన.. జస్టిస్ బీ.సుదర్శన్ రెడ్డికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సాదర స్వాగతం పలికారు. పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఎదుట నివాళులర్పించడానికి ఇండియా కూటమి మిగతా ఎంపీలతో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా జస్టిస్ కు ఎంపీ రామసహాయం శుభాకాంక్షలు తెలిపారు.



## దాతల సహకారం అభినందనీయం



**కూసుమంచి, మహా:** ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుర్కగూడెం పాఠశాలలో దాతలు అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ.. సుమారు లక్షన్నర రూపాలయలు ఖర్చు చేసి విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు, గ్రీన్ బోర్డులు అందించి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేతలు బత్తినేని ప్రకాశ్,స్వాతి లు బీమవరపు పుల్లారావు ద్వారా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బీమవరుపు పుల్లారావు మాట్లాడుతూ తాను కూడా గవర్నర్ స్కూల్ లో చదివాము అని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్ల బలోపేతం ద్వారానే మాత్రమే అన్ని వర్గాల విద్యార్థులకు మంచి చదువులు అందుతాయి అని తెలిపారు. రాబోయే కాలంలో కూడా తమ కుటుంబం నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు . అనంతరం ఈ సందర్భంగా పుల్లారావును స్కూల్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం నరేంద్ర, వై విక్రమ్, కే బాబ్జి, ఎంఏ జబ్బార్, ఏఏపీసీ చైర్ పర్సన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ సుభాషిణి, రాధిక, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ , గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## 23న జాబ్ మేళా

**ఖమ్మం, మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 23న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. భారత్ హ్యుందాయ్ ఖమ్మం, సత్తుపల్లి, మధిర లో సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ/ఎంబిఏ, 2 వీలర్ వాహనం లైసెన్స్ అర్హత గల 24 నుండి 32 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 18 వేలు ఉంటుందని తెలిపారు. మొత్తం దాదాపు 47 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

FOLLOW: @ANNTELUGU
22-08-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# 30 రోజుల కస్టడీ బిల్లు.... ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

- కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిదర్శనం
- అవినీతి వ్యతిరేకం కాదు.. విపక్షాలను అణచివేసే చర్య
- చట్టపరమైన విధానాలను తప్పించుకునేందుకు ఎత్తుగడలు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి...
- కామ్రేడ్ దొంగల కోటయ్య సంస్కరణ సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, మహా:** ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన స్థానిక టేకులపల్లి గోశాల సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో తమ్మినేని ప్రసంగించారు. అవినీతి, మర్డర్లు, రేపు చేసినవారు ఎవరైనా శిక్ష పడే గొప్ప చట్టంగా సామాన్య జనం భావించే ఈ చట్టం... వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు. ప్రతిపక్షాలను అణచివేసే చర్యల్లో భాగమే 130 రోజుల కస్టడీ బిల్లు అని తమ్మినేని తెలిపారు. బీజేపేతర పార్టీలు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ అస్త్రంలాంటిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనూ నాయకులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ కోర్టుల్లోనూ తనకు అనుకూల తీర్పులు ఇప్పించుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యే ఈ బిల్లు అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన వ్యక్తులను ఇంకోదారి లేక తొండిచేసి ఊడబీకేందుకే బీజేపీ ఈ కుట్ర చేస్తోందన్నారు. బీహార్లో 65 లక్షల ఓట్లను తీసివేశారని, దీనిలో ముస్లిం, క్రిస్టియన్, ప్రతిపక్ష పార్టీల ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో 35వేల ఓట్లు తీసివేస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గెలిచేదెట్టా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన తేజస్వీయాదవ్ ఓటే ఓటర్ లిస్టులో లేకపోవడం గమనార్హం అని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ సైతం బీజేపీ ఏజెంట్ మారిపోయి రాహుల్ గాంధీని అఫిడవిట్ ఇవ్వాల్సిందిగా కోరుతోందన్నారు. ఓ పార్టీలో గెలిచి ఇండో పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలుంటే స్పీకర్ నోటీసుకు పోయినాశాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా మంత్రి పదవులు సైతం ఇస్తున్నారని తెలిపారు. క్రిమినల్ నేరాలను విచారించే సీబీఐ, ఆర్థిక నేరాలను విచారించే ఎన్ఫోర్స్ డైరెక్టరేట్ (ఈడీ)లను సైతం బీజేపీ చెప్పుచేతల్లో ఉంచుకుందన్నారు. మాయావతి, లబ్లూప్రసాద్యాడవను ఆరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షాలను లోబర్చుకొని బీజేపీ కాళ్లమీద పడవేసుకునేందుకు ఈ బిల్లు దోహదపడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మురికున్న నేతలు బీజేపీలో చేరగానే నిర్మాతో శు ద్ధి చేసినట్టుగా ఆ పార్టీ తీరు ఉండన్నారు. ఎన్నిచేసినా ప్రతిపక్షపార్టీలు అధికారంలోకి వస్తే ఈ 30 రోజుల కస్టడీ కేసు ఆధారంగా దక్కలో వేసి అనర్హత వేటు వేస్తారన్నారు. ఈ బిల్లు మోడీ బుర్రలో పుట్టిన ఆలోచనో... అమితే చేస్తున్న కుట్రో... ఏ సుప్రీంకోర్టు చేస్తున్న గారడీ కాదని పెట్టుబడిదారుల సహజ లక్షణమే ఇదని తమ్మినేని అన్నారు. ఈ విషయాన్ని 160 సంవత్సరాల క్రితమే మారి చెప్పాడని తెలిపారు. 'పెట్టుబడిదారి సమాజం ప్రజాస్వామ్యాన్ని, ఓటుహక్కును, పార్లమెంట్ను, చట్టాన్ని, కోర్టును తన ప్రయోజనాలకు, కార్పొరేట్ శక్తుల లాభాలకు ఉపయోగపడేంతకాలం ఉపయోగించుకుంటుంది.



## జాలీ దయ లేనివాడు కమ్యూనిస్టే కాదు...

మించిన మానవతావాదులు ఎవరూ లేరన్నారు. కమ్యూనిస్టుల పై బూర్జువ పార్టీలు జాలి, దయ లేని మనుషులుగా తప్పడు ప్రచారం చేస్తున్నాయన్నారు.. మనుషులందర్నీ ప్రేమించే లక్షణం కమ్యూనిస్టులదన్నారు. పేద, ధనిక, కుల, మత, లింగ తారతమ్యాలు లేని సమానత్వ ధోరణే కదా..! కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు కోపం, ద్వేషం పెట్టుబడిదారి వ్యవస్థపైనే అన్నారు. సమానత్వానికి ఆటంకం కల్పించే పెట్టుబడిదారి సమాజాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కమ్యూనిస్టుకు ఉండాల్సిన సహృద్భావపూరిత లక్షణాన్ని పునికిపుచ్చుకున్న వారే కోటయ్య అని పేర్కొన్నారు. జయాపజయాలు, ఆర్థిక తారతమ్యాలతో నిమిత్తం లేకుండా ఆశయ సాధన కోసం తుదికంటా నిలబడేవారు కమ్యూనిస్టులన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి ఉన్న నేత దొంగల కోటయ్యగారు అని తెలిపారు. అంతకుముందు కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఆ బడిపంతులు రూటే సపరేటు..!



**జూలూరుపాడు, ఆగస్టు 21, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోనీ గంగారం తండా గ్రామంలో ట్రైబుల్ వెల్ఫేర్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ లో పనిచేస్తున్న ప్రభుత్వ బడిపంతులు రూటే సపరేట్ అని గ్రామస్తులు తెలిపారు. ఖమ్మం నుండి రాకపోకలు సాగిస్తూ, పాఠశాలకు ఆయనకు అనుకూలమైన సమయంలో వస్తూ ఆయన కావాలనుకున్నప్పుడు వెళ్ళిపోతూ ఉంటాడని, అసలు సమయపాలనే ఎరుగని సార్ గా గ్రామంలో గుర్తింపు పొందారు. నెలలో కొద్ది రోజులు మాత్రమే మొక్కుబడిగా వచ్చి పోతుంటారని అన్నారు. ఈ సారు ఇంత చక్కగా ఉద్యోగం ఎలగబెట్టడానికి కారణం ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య (ఒక్కటి) ఒకే ఒక విద్యార్థిని ఉండడమేనని వారు తెలిపారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారుల దృష్టికి రాకపోవడం విశేషం. ఆ ఒక్క విద్యార్థి ఆ పాఠశాలలో చదవడానికి కూడా మాస్టారు తన ఎసులుబాటుకు మాస్టర్ ప్లాన్ వేశాడనే వార్త వినబడుతుంది. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఆ ఉపాధ్యాయుడు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మా ఊరి అంగన్వాడికి ప్రహరీ నిర్మించండి





**జూలూరుపాడు, ఆగస్టు 21, (మహా):** మా ఊరి అంగన్వాడి కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించాలని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండల పరిధి అనంతారం గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన అటువైపుగా ఇల్లే గేదెలు, పశువులు, వీధి కుక్కలు కేంద్రంలోకి వస్తున్నాయని, గర్భిణీ స్త్రీలు బాలింతలు, చిన్నపిల్లలకు ఏమైనా హాని చేస్తాయని వారి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మా ఊరి అంగన్వాడీ కేంద్రానికి చుట్టు ప్రహరీ నిర్మించాలని అనంతరం గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన




**మధిర,మహా:** చింతకాని మండలం చింతకాని గ్రామం నందు పత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ డి సి మరియు కేవైఆర్డి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర , ఎల్ డి సి ప్రతినిధి మధుసూదన్ రావు,కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ టీ. పావని పాల్గొన్నారు. మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర మాట్లాడుతూ ఈరోజు ఎల్ డి సి మరియు కేవైఆర్టి సంయుక్త ఆధ్వర్యంలో ఈ విధమైన కార్యక్రమం ఏర్పాటు చేయటం మంచి పరిణామం అని అయితే పత్తిలో ఏ విధమైన యాజమాన్యం పద్ధతులు అవలంబించాలి అనేదానిపై వారు మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతుల విత్తిన 45 రోజుల నుండి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించాలని అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడు రోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మరియు గడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి.

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**కారేపల్లి, మహా:** నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సొసైటీ కార్యాయంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్ప్రే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుందన్నారు. దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుందన్నారు. యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియ తో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృధ్ధా అవుతుందన్నారు. నానోయూరియా స్ప్రేతో తక్కువ ఖర్చుతో అవుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్ప్రే చేసుకోవచ్చన్నారు. యూరియా కొరత లేదని, ర[illegible] యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు.

FOLLOW: @ANNTELUGU
22-08-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు




**కారేపల్లి, మహా:** దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ బానోత్ అనిల్ నాయక్ కుటుంబానికి తనతో కలిసి చదువుకున్న 10వ తరగతి స్నేహితులు గురువారం అండగా నిలిచారు.అనిల్ కుటుంబ సభ్యులకు ఫిక్సడ్ డిపాజిట్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనిల్ మరణం ఎంతో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భావనసి అరుణ్,డాక్టర్ భగత్ సింగ్,కుమారస్వామి, ఉమాదేవి,ప్రశాంత్,సందీప్,రాజేష్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి 497 కోట్లు కేటాయించాం



**నేలకొండపల్లి, ఆగస్టు 21 మహా:** ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రం లో పేద విద్యార్థుల ను ఉన్నత చదవులు చదవడానికి ప్రభుత్వం పని చేస్తుంది అని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో గురువారం పర్యటించారు. మండలంలోని బోదులబండ గ్రామం లోని హైస్కూల్ నందు పియస్ ర్ ట్రాస్ట ద్వారా సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యార్థుల చదువు పై దృష్టి పెట్టి పెద్ద విద్యార్థుల కోసం పని చేస్తుంది. ప్రైవేట్ సెక్టర్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉండాలి ప్రతి పాఠశాలలో 100% ఉత్తీర్ణత వచ్చేటట్టుగా పనిచేయాలి. విద్యార్థులలో నైపుణ్యం వెలికి తీయాలి. ప్రభుత్వ పాఠశాల పై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా పనిచేయాలి. నియోజకవర్గ వ్యాప్తంగా దూర ప్రాంతం నుంచే వచ్చే బాలికలకు 500 సైకిళ్ళను పంపిణి చేస్తున్నం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకురి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, సిపిఐ మండల సహయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, పొలంపల్లి నారయణ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వనసమారాధన మహోత్సవం



**జూలూరుపాడు, ఆగస్టు 21, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనసమారాధన కార్యక్రమాన్ని గురువారం జరుపుకున్నారు. పద్మశాలీలంతా కుటుంబ సమేతంగా ఆనందోత్సవాల నడుమ వనం బాట పట్టారు. కొత్త పరిచయాలు, పలకరింపులు, ఆత్మీయ ఆలింగనాలు, యోగక్షే మాలు, కుశల కబుర్లు, ఆట పాటలుతో గ్రామ సమీపంలోని సంతాన వేణుగోపాల స్వామి కొలువై ఉన్న పాలగుట్టపై రోజంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ.. పద్మశాలీ కులబంధువులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సోబ్బని సూర్యం, గ్రామ అధ్యక్షులు సోబ్బని శ్రీను, పడమటి నర్సాపురం గ్రామ అధ్యక్షులు పెంటి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



**నేలకొండపల్లి, ఆగస్టు -21,మహా:** ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గువ్వల గూడెం గ్రామంలో ఖమ్మం కోదాడ జాతీయ రహదారి నుండి బాల సముద్రం వరకు కోటి 55 లక్షల రూపాయలతో చేపట్టిన బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 25 లక్షలతో నిర్మించనున్న నేలకొండపల్లి ఏరియా పశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు, బుద్దారం గ్రామంలో 7 కోట్లతో చేపట్టిన నేలకొండపల్లి గండ్రాయి రోడ్డుపై బ్రిడ్జి పనులకు, అప్పలనరసింహాపురంలో 14 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గువ్వల గూడెం గ్రామంలో గతంలో 78 లక్షలు ఖర్చు చేసి అంతర్గత సిసి రోడ్లు వేయడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశామని అన్నారు. గత 20 నెలల కాలంలో గువ్వలగూడెం గ్రామానికి 2 కోట్ల 60 లక్షల వరకు అభివృద్ధి నిధులు మంజూరు చేసామని అన్నారు.

# గో బ్యాక్ మార్వాడిస్ కాదు రోహింగ్యా ముస్లింలను తరిమిద్దాం



**ఖమ్మం, మహా:** దేశంలో ప్రాంతీయత, వర్గీయత, మతపరమైన విభజనలు పెంచే కుట్రలు కొత్తకొత్త రూపాల్లో బయటకు వస్తున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కొంతమంది హిందూ వ్యతిరేకవాదులు 'గో బ్యాక్ మార్వాడిస్' అంటూ కొత్త వివాదం రేపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అనాదిగా వేర్వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలు, వేర్వేరు కులాలు, వర్గాలు, మతాలు ఒకే చోట కలిసి జీవించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని గుర్తుచేశారు. 'మన దేశంలో మార్వాడులు, గుజరాతీలు, ఉత్తర భారతీయులు, దక్షిణ భారతీయులు అందరూ వివిధ రాష్ట్రాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. వారిని వెనక్కి పంపమని చెప్పడం హిందూ సమాజంలోనే చీలికకు దారి తీసే కుట్ర' అని కోటేశ్వరరావు అన్నారు. అయితే, హిందూ సమాజాన్ని మోసపెట్టే ప్రయత్నాలు చేయకుండా నిజమైన సమస్యను ఎదుర్కోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు. 'మన రాష్ట్రంలో, ముఖ్యంగా ఖమ్మం నగరంలో, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడి వచ్చిన రోహింగ్యా ముస్లింలు మగ్గం పని పేరుతో స్థిరపడ్డారు. వీరు కేవలం ఖమ్మంలోనే కాదు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సహా అనేక పట్టణాల్లో వ్యాపించి ఉంటున్నారు. దేశ భద్రతకు ముప్పుగా మారే ఈ అక్రమ వలసదారులను గుర్తించి తరిమికొట్టడం ప్రతి దేశభక్తుడి కర్తవ్యమని' ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, రోహింగ్యా ముస్లింలు కేవలం కార్మికుల్లా పనిచేస్తున్నారనుకోవడం పొరపాటని హెచ్చరించారు. 'వీరిలో చాలామంది తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి, దేశ భద్రతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు. మత్తు ద్రవ్యాల అక్రమ రవాణా, నకిలీ గుర్తింపు కార్డుల సృష్టి, అనధికారిక వలసల ఏర్పాటులో వీరి ప్రమేయం ఉందని గోప్య నివేదికలు చెబుతున్నాయి. వీరిని నిర్లక్ష్యం చేస్తే రేపు మన సమాజానికి పెద్ద సమస్యగా మారతారు' అని ఆయన అన్నారు. మార్వాడీలపై ప్రస్తుతమున్న 'గో బ్యాక్' నినాదం వెనుక వాస్తవానికి దేశ వ్యతిరేక శక్తుల దురుద్దేశం దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. 'మన హిందూ సమాజం ఎప్పటినుంచో ఒకే కుటుంబంలా, భిన్న ప్రాంతాల ప్రజలతో కలసికట్టుగా జీవనం సాగించింది. హిందువుల్లో చీలిక తీసుకురావడం కాకుండా, మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని రక్షించుకోవడం ప్రాధాన్యం' అని ఆయన పిలుపునిచ్చారు.

### ఖమ్మంలో ప్రత్యేక దృష్టి అవసరం

**ఖమ్మం నగరంలో మగ్గం పనులు, చిన్నచిన్న వ్యాపారాల పేరుతో దాక్కున్న రోహింగ్యా ముస్లింలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'ఈ అంశంపై పోలీసు విభాగం, ఇంటెలిజెన్స్ సంస్థలు తక్షణ చర్యలు ప్రారంభించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠిన వైఖరితో వ్యవహరించాలి. ఖమ్మం నుంచి రాష్ట్ర రాజధాని వరకు ప్రతి మూలలో దాగి ఉన్న అక్రమ వలసదారులను వెతికి పట్టుకొని తరిమికొట్టాలి' అని ఆయన అన్నారు.**

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**జూలూరుపాడు, ఆగస్టు 21, (మహా):** మండల వ్యాప్తంగా వర్షాల కారణంగా అన్ని గ్రామాలలో అపరిశుభ్రత నెలకొని, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని, తక్షణమే పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, అదేవిధంగా ప్రభుత్వం పేదలకు ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం నిరసన చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో తాళ్ళూరీ రవి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని, తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలను రోగాల బారిన పడకుండా రక్షించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న నేటికి ప్రజల సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారని నాయకులు ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, బానోతు ధర్మ, మండల కార్యదర్శి జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, రైతు సంఘం జిల్లా నాయకులు లింగాల వీరభద్రం, బైరు వెంకన్న, పార్టీ మండల నాయకులు వీ శరత్ బాబు, టి నరసింహారావు, పోలబోయిన కేశవరావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కారేపల్లి మండలం లో పర్యటించనున్న వైరా ఎమ్మెల్యే




**కారేపల్లి, మహా:** వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుక్రవారం కారేపల్లి మండలంలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గాదెపాడులో 20 లక్షల అంచనా నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని చంద్ర ప్రకాష్ తెలిపారు.

## హై లెవెల్ బ్రిడ్జి లేక నానా తిప్పలు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం తూర్పు గూడెం బేతంపూడి గ్రామాల మధ్య పొంగిపొర్లుతున్న వాగు అటువైపుగా వెళ్లే ప్రయాణికులు నానా తిప్పలు పడుతున్నారు వాన వెలిసి రెండు మూడు రోజులు కావస్తున్న నేటికీ వాగు దాటాలంటే ప్రయాణికులు అరచేతుల ప్రాణాలు పెట్టుకుని పోవాల్సిందే పలుమార్లు ప్రజా ప్రతినిధులను అధికారులను దృష్టికి తీసుకెళ్లిన నేటికీ బ్రిడ్జి పన్నులు మొదలపెట్టకపోవడం శోచనీయం వర్షాకాలం అయితే నానా తిప్పలు పడాల్సిందే సంబంధిత అధికారులు ఇకనైనా ఈ బ్రిడ్జి పనులను దృష్టి సాదించి మంజూరు చేయవలసిందిగా తూర్పు గూడెం నుండి బేతంపూడి సుజాతనగర్ గా వెళ్లి ప్రయాణికుల గోడు అలను నెరవేర్చడానికి మొత్తుకుంటున్నారు

మహా పత్రిక
ANN తెలుగు

# విద్యాభివృద్ధికి పొంగులేటి ముద్ర



**ఖమ్మం, ఆగస్టు 21, మహా:** 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. 8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యాన్ని వేగవంతం చేయాలి



**సత్తుపల్లి, ఆగస్టు 21: మహా:** గ్రామాలలో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని సిపిఐ (ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో గురువారం వేపులపాటి కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన సత్తుపల్లి పార్టీ మండల కమిటీ సమావేశంలో మాదినేని రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత స్థానిక ఎన్నికలను జరపకుండా ఓటమి భయంతో వాయిదా వేస్తూ వస్తుంది అన్నారు.ఇదే క్రమంలో గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరుణం నెలకొని ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో మలేరియా,డెంగ్యూ అనేక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయి సర్వేలు నిర్వహించి పాలకుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేయాలని సూచించారు.స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు, దోమల నివారణ మందులు కొట్టించే పరిస్థితి లేదన్నారు. పంచాయతీల్లో ట్రాక్టర్లు రిపేర్లు, డీజిలకు డబ్బులు లేవని సాకుతో చెత్తాచెదారం పేరుకుపోయిన పరిసరాలను శుభ్రపరిచే పరిస్థితి లేదన్నారు. ఈసమావేశంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, అయినంపూడి సనందన రావు, ఎలగం కృష్ణ, కువ్వారపు లక్ష్మణరావు, బండి వేలాద్రి, ఎలగం రాములు, హసావత్ కృష్ణ, తోటకూర వెంకట్రావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రఘు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి



**ముదిగొండ ఆగస్టు 21 మహా:** ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత కోరారు.మండల పరిధిలో న్యూలక్ష్మీపురం ,ఖానాపురం,పండ్రేగుపల్లి గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు పలు సలహాలు,సూచనలు అందించి అవగాహన కల్పించారు.గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య పనులు,సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించి,డెంగ్యూ వ్యాధి విస్తరించకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరోగ్య నియమాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,ప్రధానమంత్రి ఆవాస యోజన,స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పథకాలపై గ్రామస్థాయిలో పురోగతి సాధించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్ ఆశాలత పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,హౌసింగ్ ఏఈ సతీష్,పంచాయతీ కార్యదర్శులు డేగల సురేష్ బాబు,సిహెచ్ నాగశ్రీ, జె తులసీరామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,న్యూలక్ష్మీపురం మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్,సిహెచ్ నాగేశ్వరరావు, పోతురాజు పురుషోత్త, పంచాయతీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**ముదిగొండ ఆగస్టు 21 మహా:** మండల కేంద్ర ముదిగొండతోపాటు,గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని సిఐ వడ్డేపల్లి మురళి గురువారం ఒక ప్రకటనలలో చెప్పారు. గణేష్ మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం,రోడ్డుకు అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయరాదని,చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగించే,ఏఒక్క పని చేయొద్దని ఆయన పేర్కొన్నారు.

## 'రాజీవ్ గాంధీ మెమోరియల్' ట్రోఫీ కైవాసం చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల



**భద్రాద్రి కొత్తగూడెం:** ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ- 2025'ని కొత్తగూడెం లోని శ్రీ చైతన్య స్కూల్ కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రపురంలో గల భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ (బీకేసీఏ) మైదానంలో అండర్ 14 జట్లకు మధ్య జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్స్ ఘనంగా ముగిసింది. ఈ ట్రోఫీ ప్రధానానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేష్ కుమార్ హాజరయ్యారు. ఫైనల్స్ మ్యాచ్లో శ్రీ శారద విద్యాలయ స్కూల్ జట్టుపై నిర్ణీత 20 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని శ్రీ చైతన్య స్కూల్ జట్టు చేదించి విజేతలుగా నిలిచారు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు.